క్లుప్తంగా

నేడు కొత్తచోడిపల్లిపేటలో గడప గడపకూ...

తొండంగి: మండలంలోని పెరుమాళ్లపురం పంచాయతీ కొత్తచోడిపల్లిపేటలో గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ పసుపులేటి సతీష్ తెలిపారు. ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని వినతి



తునిలో మంత్రి రాజాకు వినతిపత్రం అంజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తుని: ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తుని మండలం ఎస్.అన్నవరంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ముప్పిడి శ్యామ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు మంత్రి రాజాను కలిసి ఎస్సీ వర్గీకరణ బిల్లుకు మద్దతి ఇవ్వాలని వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్ ప్రత్యేక సమావేశం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరుగుల సత్తిబాబు, ఆరుగుల ప్రవీణ్, శీలు ప్రసాద్, మహేష్, సంజయ్, కింతాడ చిలక పాల్గొన్నారు.

ప్రజలందరికీ రక్షిత తాగునీరు



మర్రివీడులో తాగునీటి ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

ఏలేశ్వరం: ప్రతి పల్లెకూ పూర్తిస్థాయిలో రక్షిత తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని మర్రివీడు అంబేడ్కర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంక్‌ను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. తాగునీటి, డ్రైన్‌లు, సీసీరోడ్ల నిర్మాణాలను వేగవంతం చేశామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నానిశెట్టి సంకురమ్మ, పార్టీ నాయకులు పల్లెల బ్రహ్మాజీరావు, కస్తూరి అప్పలరాజు, బంటుపల్లి ప్రసాద్, సఖిరెడ్డి బుజ్జి, నానిశెట్టి లోవరాజు, అలమండ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ సత్యనారాయణ మృతికి సంతాపం

ఏలేశ్వరం: లింగపర్తికి చెందిన సీనియర్ పాత్రికేయులు సుంకర సత్యనారాయణ మృతికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఏలేశ్వరం పట్టణంలో బుధవారం సీపీఐ (ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో సత్యనారాయణ సంతాప సభ నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొశిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ సేవలు ప్రశంసనీయమన్నారు. సత్యనారాయణ ఆకస్మికంగా మృతిచెందడం బాధకరమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గండేటి నాగమణి, గుమ్మడి పాదాలమ్మ, గుర్రం గోవిందు, పందిరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల ర్యాలీ

తుని: ఎల్ఐసీ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎల్ఐసీ కార్యాలయం వద్ద ర్యాలీని బ్రాంచి మేనేజర్ జి.సత్యనారాయణ ప్రారంభించారు. ఉద్యోగులు, ఏజెంట్లు బ్యానర్లు పట్టుకుని జీఎన్‌టీ రోడ్డులో ర్యాలీ చేశారు. జయహో ఎల్ఐసీ, ఇంటింటికీ బీమా–ప్రజల జీవితాలకు ధీమా అంటూ నినాదాలు చేశారు. యూనియన్ అధ్యక్షుడు వీఎస్‌వీ సత్యనారాయణ, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ సందీప్ రెడ్డి, వరప్రసాద్, సాయిబాబా, అప్పారావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

గజ్జనపూడిలో టీడీపీ ఇంటింటా ప్రచారం

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని గజ్జనపూడిలో బుధవారం టీడీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరుపుల సత్యప్రభ ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు, అమరాధి వెంకట్రావు, కొమ్ముల కన్నబాబు, బద్ది రామారావు, బొదిరెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలోని కృష్ణుని ఆలయం వద్ద పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



లింగంపర్తిలో ఉట్టికొడుతున్న గోవులు



రాచపల్లి అరుణాచల క్షేత్రంలో కోలాటం ప్రదర్శిస్తున్న చిన్నారులు



గజ్జనపూడిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- గ్రామాల్లో ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమాలు



కిర్లంపూడిలో శ్రీకృష్ణుని వేషధారణలతో అలరించిన విద్యార్థులు

ఏలేశ్వరం: శ్రీకృష్ణాష్టమి వేడుకలు తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లో బుధవారం వైభవంగా జరిగాయి. గ్రామాల్లోని పలు ఆలయాల వద్ద ఉట్టికొట్టే ఉత్సవం నిర్వహించారు. ఏలేశ్వరం వాగువారి వీధిలోని శ్రీకృష్ణుని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేత, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సామంతుల సూర్యకుమార్, ఏఎంసీ డైరెక్టర్ పైల విజయ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు యిజనగిరి ప్రసాద్, మామిడిపాక సతీష్, పతివాడ జగదీష్, అరవాల నాగరాజు తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని లింగంపర్తిలో త్రైతసిద్ధాంత ఆదికర్త, శతాధిక గ్రంథకర్త ఆచార్య ప్రబోధనందా యోగీశ్వరుల ఆశీస్సులతో రాజమహేంద్రవరానికి చెందిన జ్ఞానవేదిక ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.

శంఖవరం: కృష్ణాష్టమిని పురస్కరించుకుని బుధవారం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు తరలి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పలు ఆలయాల్లో భజనలు నిర్వహించారు. మండలంలోని కత్తిపూడి, శంఖవరం, నెల్లిపూడి, మండపం, జి.కొత్తపల్లి, అచ్చంపేట, మండపం తదితర గ్రామాల్లోని కృష్ణుని ఆలయాల వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. యువత పోటీ పడి ఉట్టి కొట్టారు.

రామ్‌సాయి గోకులంలో...

గోకవరం: మండలంలోని వీరలంకపల్లి గ్రామ శివారున ఉన్న రామ్‌సాయి గోకులంలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గోకులం నిర్వాహకులు పలివెల వీరరాఘవులు, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో సనాతన ధర్మ ప్రబోధన స్వచ్ఛంద సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తోట సాయిబాబు పర్యవేక్షణలో గోకులంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు గోవులకు పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం గోకులం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన సుమారు 1200 మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో కొరిపల్లి అప్పలస్వామి, పీతా గుణలక్ష్మి, పొంతపల్లి విజయ్, బావన పోశియ్య తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లి: మండల వ్యాప్తంగా బుధవారం శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామాల్లోని ఆలయాల వద్ద ఉట్టి కొట్టే ఉత్సవం నిర్వహించారు. మురారిలో ఎంపీపీ చలగళ్ల దొరబాబు, ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. మండలంలోని గండేపల్లి, తాళ్లూరు, నీలాద్రిరావుపేట, మల్లేపల్లి, యల్లమిల్లి తదితర గ్రామాల్లోని శ్రీకృష్ణుని ఆలయాలకు భక్తులు పోటెత్తారు.

ప్రత్తిపాడు రూరల్: మండల వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ధర్మవరం, రాచపల్లి, ఒమ్మంగి, ఉత్తరకంచి, పెద్దిపాలెం, గజ్జనపూడి గ్రామాల్లోని శ్రీకృష్ణుని ఆలయాలకు భక్తులు పోటెత్తారు. గజ్జనపూడిలో యాదవ యూత్ ఆధ్వర్యంతో బైక్ ర్యాలీ నిర్వహించారు. గొనగాల అవినాష్ సారథ్యంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీని గ్రామ సర్పంచ్ గొనగాల అప్పలరాజు, ఎంపీటీసీ మొల్లి వీరబాబు ప్రారంభించారు. పెద్దిపాలెం, వేములపాలెం, రౌతుపాలెం, ఉత్తరకంచి, ఒమ్మంగి, రాచపల్లి, ధర్మవరం, కొడవలి, పోతులూరు, వాకపల్లి, శాంతిఆశ్రమం, చింతలూరు మీదుగా ర్యాలీ తిరిగి గజ్జనపూడికి చేరుకుంది. ర్యాలీలో భాగంగా మార్గ మధ్యలో శ్రీకృష్ణుడి ఆలయాల్లో స్వామివారిని దర్శించుకొన్నారు. ప్రత్తిపాడు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కిర్లంపూడి: మండలంలో శ్రీకృష్ణాష్టమి సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామాల్లో కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ఏకాహం నిర్వహించారు. సాయంత్రం గ్రామాల్లో ఉట్టి కొట్టే ఉత్సవం నిర్వహించారు. ఉట్టిని కొట్టేందుకు యువకులు పోటీ పడ్డారు.

అలరించిన వేషధారణలు

మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కిర్లంపూడిలోని విజ్ఞాన భారతి స్కూల్‌కు చెందిన 93 మంది చిన్నారులు వినూత్నంగా శ్రీకృష్ణుని వేషధారణలతో ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో జగపతి నగరం సర్పంచ్ మహేంద్రాడ శ్రీలత, హెచ్ఎం గాడి శ్రీనివాస్, పాదంపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడి: మండలవ్యాప్తంగా బుధవారం కృష్ణాష్టమి వేడుకులు ఘనంగా జరిగాయి. మండలంలోని రాజవరం, ములగపూడి, ఎ.మల్లవరం, ఎస్ఎస్ పట్నం, ఎస్.అగ్రహారం, పారుపాక, శృంగవరం, రౌతులపూడి గ్రామాలోని కృష్ణుని దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అరుణాచలంలో..



ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడు

ప్రత్తిపాడు రూరల్: రాచపల్లిలోని అపిత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి క్షేత్రంలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాచపల్లి పరిసర గ్రామాల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్నారుల కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ఉట్టికొట్టిన గోవులు

ఏలేశ్వరం: మండలంలోని లింగంపర్తిలో శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని గోవులు ఉట్టి కొట్టాయి. నాడీపతి గోశాలలో పుంగనూరు ఆవులతో ఉట్టి కొట్టించారు. నాడీపతి వైద్యులు పి.కృష్ణమరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పొన్న వాహనంపై స్వామివారి ఊరేగింపు

అన్నవరం: శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి రత్నగిరిపై సత్యదేవుని శ్రీకృష్ణుడిగా, అనంతలక్ష్మీ అమ్మవారిని రాధగా అలంకరించి గ్రామంలో పొన్నవాహనంపై ఊరేగించారు. రాత్రి 7 గంటలకు స్వామి, అమ్మవార్లను ఊరేగింపుగా కొండదిగువకు తీసుకువచ్చారు. అక్కడ పండితులు ప్రత్యేక పూజలు చేయగా దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ చంద్రశేఖర్ అజాద్ కొబ్బరి కాయ కొట్టి పొన్న వాహనం ఊరేగింపును ప్రారంభించారు. గ్రామంలోని మెయిన్ రోడ్లు మీదుగా చిన్నారుల కోలాటం, గంగిరెద్దుల సంబరాలతో ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. పలు చోట్ల భక్తులు స్వామి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఊరేగింపులో దారి పొడవునా స్వామివారి గోధుమ నూకప్రసాదం, వెన్న, పంచదార కలిపిన మిశ్రమాన్ని పంపిణీ చేశారు.



అన్నవరంలో పొన్న వాహనంపై స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు



పొన్న వాహనంపై ప్రత్యేక అలంకరణలో శ్రీకృష్ణుడు, రాధ అమ్మవారు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు



మర్రివీడులో మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్

- ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్
- మర్రివీడులో గడపగడపకూ మనప్రభుత్వం

ఏలేశ్వరం: తమ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని మర్రివీడులో బుధవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగేళ్లలోనే 99 శాతం ఎన్నికల హామీలను అమలు చేశారన్నారు. అర్హతే ప్రామాణికంగా అన్నివర్గాలకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నానిశెట్టి సంకురమ్మ, పార్టీ నాయకులు పల్లెల బ్రహ్మాజీరావు, కస్తూరి అప్పలరాజు, బంటుపల్లి ప్రసాద్, సఖిరెడ్డి బుజ్జి, నానిశెట్టి లోవరాజు, అలమండ చలమయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా
- అల్లిపూడిలో గడప గడపకూ మన ప్రభుత్వం



అల్లిపూడిలో మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి దాడిశెట్టి రాజా

కోటనందూరు: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. మండలంలోని అల్లిపూడిలో బుధవారం ఆయన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత నాలుగేళ్లలో సంక్షేమ పథకాల రూపంలో ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. స్థానిక మహిళలు సీసీ రోడ్లు, డ్రైన్లు తదితర సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి రాజా మాట్లాడుతూ కల్లిబొల్లి మాటలతో మారు వేషాల్లో వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులను నమ్మొదన్నారు. గతంలో బాండ్లు ఇచ్చి మోసం చేసిన చంద్రబాబు మరోసారి బాండ్లు ఇస్తానని ప్రజలను నమ్మిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ఊపిరిగా పాలన సాగిస్తున్న సీఎం జగన్‌ను, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తనను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ, ఎంపీపీ లగుడు శ్రీనివాసు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర డైరెక్టర్ లంక ప్రసాద్, మండలాధ్యక్షుడు సుర్ల రాజు, సొసైటీ అధ్యక్షుడు గొర్లి రామచంద్రరావు, తుని ఏఎంసీ చైర్మన్ మాకినీడు బాబు, వైస్ చైర్మన్ వెలగా వెంకటకృష్ణాజీ, సర్పంచులు తరిపే చినతల్లి, సుర్ల రాంబాబు, జిగటాల వీరబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పోతల రమణ, చింతకాయల చిట్టిబాబు, గర్సింగు దొరబాబు, కుంచే అచ్చిరాజు, కో ఆప్షన్ మెంబర్ జిగటాల కోట సత్తిబాబు, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యశర్మ, తహసీల్దార్ ఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో నలుగురి అరెస్ట్



స్వాధీనం చేసుకున్న సరకు, నిందితులతో పోలీసులు

తుని: విశాఖ ఏజెన్సీ నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేశామని తుని పట్టణ సీఐ ఎం.గీతా రామకృష్ణ తెలిపారు. బుధవారం తుని పట్టణం సీతారాంపురం వద్ద జాతీయ రహదారిలో వాహనాల తనిఖీ నిర్వహించామన్నారు. కాకినాడ రూరల్ మండలం, కాకినాడ పట్టణం, తమిళనాడు సేలంకు చెందిన మీసాల షణ్ముఖ, జగడం చైతన్య సిద్ధార్థ, జగన్నాథం పెద్దిరాజు, కార్తి కలిసి 22 కిలోల గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారు. దీని విలువ రూ.1.10 లక్షలు. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా చింతపల్లిలో గుర్తు తెలియని వ్యక్తి నుంచి 22 కిలోల గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు తరలిస్తున్నట్టు విచారణలో తెలిపారు. వీరంతా చెడు వ్యసనాలకు లోనై అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్నారు. కాకినాడకు చెందిన మీసాల షణ్ముఖపై రెండు కేసులు, జగడం చైతన్య సిద్ధార్థపై కాకినాడ, రాజమహేంద్రవరం, కిర్లంపూడిలో ఆరు కేసులు, జగన్నాథం పెద్దిరాజుపై సర్పవరం, ముమ్మిడివరంలో రెండు క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. మరొ వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి కేసును పట్టుకున్న పోలీసులను డీఎస్పీ లతాకుమారి అభినందించారు.

మానవత్వం చాటుకున్న శ్రీనివాస్



బాధితుడు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు నగదు, సరుకులను అందజేస్తున్న దృశ్యం

తుని: పుట్టెడు కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న దాడిశెట్టి శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. తుని పట్టణం కిల్లాడ వారి వీధిలోకి చెందిన మొల్లి వెంకటేశ్వరరావుకు బ్రెయిన్ స్ట్రోకు వచ్చి పక్షవాతానికి గురయ్యాడు. దింతో రెండు కిడ్నీలు దెబ్బతిని మంచానికే పరిమితమయ్యాడు. విషయాన్ని స్థానికులు వాట్సాప్‌లో దాడిశెట్టి శ్రీనివాస్‌కు పంపారు. వెంటనే స్పందించిన ఆయన బుధవారం బాధిత కటుంబానికి రూ.50 వేలు నగదు, మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏలేరు కాలువలో వ్యక్తి గల్లంతు

ఏలేశ్వరం: మండల పరిధిలోని ఏలేరు ఎడమ కాలువలో బుధవారం వ్యక్తి గల్లంతయ్యాడు. కాకినాడకు చెందిన చింతాడ రాజు (48) తన స్నేహితులతో కలిసి అడ్డతీగల మండలం గొంటువానిపాలేనికి శుభకార్యం నిమిత్తం వెళ్లాడు. మార్గమధ్యలో ఏలేరు ఎడమ కాలువలోకి స్నానానికి దిగి గల్లంతయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా జాన్‌విక్టర్



కాకినాడలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న జాన్‌విక్టర్

కోటనందూరు: స్థానిక హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎస్ఏపీఈ) టీచర్‌గా పని చేస్తున్న నందిక జాన్‌విక్టర్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. టీచర్స్ డే సందర్భంగా మంగళవారం కాకినాడ జేఎన్‌టీయూలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కృతి కాశుక్లా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు పొందిన జాన్‌విక్టర్‌ను ఎంపీపీ లగుడు శ్రీనివాసు, సర్పంచ్ గర్సింగు శివలక్ష్మి, పీఎంసీ చైర్మన్ ఉల్లూరి కనకదుర్గశ్రీను, హెచ్ఎం వేణుగోపాల్ అభినందించారు.

అర్హులందరికీ పింఛన్లు

- ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ
- గోకవరంలో 312 మందికి కొత్త పింఛన్ల పంపిణీ



గోకవరంలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీవల్లి, జెడ్పీటీసీ శ్రీరంగ

గోకవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ పింఛన్లు అందుతున్నాయని ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ అన్నారు. గోకవరం మండలంలోని 312 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయి. వీటిని బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి అధ్యక్షతన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా పింఛను లబ్ధిదారులకు ప్రతినెలా ఒకటో తేదీ ఉదయమే వలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పింఛను మంజూరు కావాలంటే నెలల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదన్నారు. లబ్ధిదారులు పింఛన్ల కోసం పంచాయతీ కార్యాలయాల వద్ద రోజుల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు నానాయాతనలు పడేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం నేరుగా లబ్ధిదారుల ఇంటికే పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పద్మజ్యోతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాటి రాంబాబు, పార్టీ నాయకుడు సుంకర వీరబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, నరాలశెట్టి నర్శయ్య, బద్దిరెడ్డి రాంబాబు (రెడ్డి), బద్దిరెడ్డి అప్పన్నదొర, తోలేటి రాంప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన హిందూ ధర్మప్రచార మాసోత్సవాలు

అన్నవరం: రత్నగిరి దేవస్థానం ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన హిందూ ధర్మ ప్రచార మాసోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గత నెల 6న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలను అన్నవరం దేవస్థానంలో ప్రారంభించిన విషయం తెలిసిందే. నెల రోజుల పాటు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలో ఈ ప్రచార కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించినట్లు ఈఓ చంద్రశేఖర్ అజాద్ తెలిపారు. సత్యదేవుని ప్రచార రథంతో ధర్మప్రచారం, పలు చోట్ల సత్యదేవుని సామూహిక వ్రతాలు నిర్వహించినట్టు చెప్పారు.